ISLAMIC PROPAGATION OFFICE IN RABWAH
P.O. BOX 29465 ARRIYADH 11457
TEL: 014454900 - FAX: 014970126

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة
ص.ب ٢٩٤٦٥ الرياض ١١٤٥٧
هاتف ٠١٤٤٥٤٩٠٠– فاكس ٠١٤٩٧٠١٢٦

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడూ, అపారకృపాశీలుడూ అయిన అల్లాహ్ పేరుతో

## హదీథ్ :08

## అపనిందలు వేయటం నిషేధించబడినది - تحريم الغيبة

حَدَّثَنَا يَحْيَىٰ بْنُ أَيُّوبَ وَ شَيْبَةَ وَ ابْنُ حُجْرٍ قَالُوا: حَدَّثَنَا إِسْمَاعِيلُ عَنِ الْعَلَاءِ عَنْ أَبِيهِ، عَنْ أَبِي هُرَيْرَةَ

أَنَّ رَسُولَ اللَّهِ قَالَ " أَتَدْرُونَ مَا الْغِيبَةُ؟ " قَالُوا "اللَّهُ وَرَسُولُهُ أَعْلَمُ" قَالَ "ذِكْرُكَ أَخَاكَ بِمَا يَكْرَهُ" قِيلَ " أَفَرَأَيْتَ إِنْ كَانَ فِي أَخِي مَا أَقُولُ؟ " قَالَ " إِن كَانَ فِيهِ مَا تَقُولُ، فَقَدِاغْتَبْتَهُ. وَإِنْ لَمْ يَكُنْ فِيهِ، فَقَدْ بَهَتَّهُ " رواه صحيح مسلم

హద్దథనా యహ్యా ఇబ్ను అయ్యూబ వ షిబత వ ఇబ్ను హుజ్రిన్ ఖాలూ, హద్దథనా ఇస్మాయీలు అనిల్ అలాయి అన్ అబిహి, అన్ అబి హురైరత అన్న రసూలల్లాహి ఖాల, **"అతద్రూన మా అల్ గీబతు ?" ఖాలూ, "అల్లాహు వ రసూలుహు ఆలము". ఖాల, "దిక్రుక అఖాక బిమా యక్రహు". ఖీల, "అఫరాయ్తు ఇన్ కాన ఫీ అఖి మా అఖూలు ?" ఖాల, "ఇన్ కాన ఫీహి మా తఖూలు, ఫఖదిగ్ తబ్తహు. వ ఇన్ లమ్ యకున్ ఫీహి, ఫఖద్ బహత్తహు".** రవాహ్ సహీ ముస్లిం .

అస్సనద్ (ఉల్లేఖకుల పరంపర) సహీ ముస్లిం హదీథ్ గ్రంధంకర్త ← యహ్యా ఇబ్ను అయ్యూబ ← షిబత వ ఇబ్ను హుజ్రిన్ ← ఇస్మాయీలు అనిల్ అలాయి ← అన్ అబిహి ← అబి హురైరత (రదిఅల్లాహుఅన్హు) ← ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లం హితోపదేశం.

అల్ మతన్ (బోధించిన అసలు విషయం) అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ ఉపదేశించినారు. **"అల్ గీబ అంటే ఏమిటో మీకు తెలుసా?" సహచరులు ఇలా జవాబు ఇచ్చినారు, "అల్లాహ్ మరియు అల్లాహ్ యొక్క ప్రవక్తకు అందరి కంటే ఎక్కువగా తెలుసును". అప్పుడు ప్రవక్త ఇలా తెలిపినారు," మీరు మీ సహోదరుని గురించి అతనికి బాధ కలిగించే విధంగా చెప్పటం". (అదివిని) సహచరులు ఇలా ప్రశ్నించారు, "ఒకవేళ మేము ఏదైతే చెప్పినామో అది మా సహోదరునిలో ఉంటే?" అప్పుడు ప్రవక్త ఇలా పలికారు, "ఒక వేళ ఏదైతే చెప్పినారో అది అతనిలో ఉంటే, మీరు అతడిని కించ పరచిన వారవుతారు. ఒక వేళ అది అతనిలో లేకుంటే, మీరు అతడిపై అపనింద మోపిన వారవుతారు"** సహీ ముస్లిం హదీథ్ గ్రంధం.

## ఉల్లేఖకుని పరిచయం:

అబు హురైరా రదియల్లాహు అన్హు పూర్తి పేరు అబ్దుర్రహ్మాన్ బిన్ సఖర్ అద్దూసీ. ఆయన 7వ హిజ్రీ సంవత్సరంలో ఖైబర్ విజయం సందర్భంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచర్యంలోనికి చేరినారు. ఎక్కువ హదీథ్ లను జ్ఞాపకం ఉంచిన సహచరులలో (సహాబాలలో) ఒకరు.

## హదీథ్ వివరణ

ముస్లిం సమాజానికి నష్టం కలిగించే దుష్టుల చెడుగుణాల గురించి ఇతరులను సావధానపర్చటంలో ఎటువంటి తప్పూ లేదు. ఈ హదీథ్ లో 'సోదరుడు' అనే పదాన్ని వాడటంలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం వివేకం చూపించారు. ముఖ్యంగా ఈ హదీథ్ ఒక ముస్లిం తోటి ముస్లిం పై చాడీలు చెప్పకూడదని సూచిస్తుంది. ఎందుకంటే, తోటి ముస్లింలను సోదరులుగా స్వీకరించిన తర్వాత, వారిని క్షమించివేయవలెను, వారి తప్పులను గోప్యంగా ఉంచవలెను, మరియు వారిలోని చెడు గుణాలు త్వరగా దూరమవ్వాలని ప్రార్థించాలే తప్ప వాటిని నలుగురిలో వ్యాపింపచేయకూడదు. ఆ చెడు గుణాలకు సాక్ష్యంగా మారకూడదు. కాని ఎవరైనా ఇతరులలోని అవినీతిని, వ్యభిచర్యాన్ని, పోకిరితనాన్ని, సిగ్గుమాలినతనాన్ని, చెడుగుణాలను అసహ్యించుకోవలెను. అంతేకాని అనవసరంగా నలుగురిలో చర్చించటం తగదు. పరాసకాలాడుతూ, ఇతరుల మీద లేనిపోనివి చెప్పటం 'చాడీలు' అనబడదు. చివరిగా ఏ ఏ విషయాలు చాడీలు అనబడతాయో, ఇస్లామీయ ధర్మశాస్త్రంలో చాలా వివరంగా తెలియజేయబడినది. ఇంకా అటువంటి చాడీలు చెప్పటాన్ని ఇస్లాం ధర్మం పూర్తిగా నిషేధించిదనేది సర్వసాధారణమైన విషయం మరియు దీనిని పండితులందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు.

## ఈ హదీథ్ యొక్క ప్రయోజనాలు (లాభాలు):

a. ముస్లింలు తమ మానమర్యాదలను కాపాడుకోవటం కోసమైనా ఇస్లాం ఆదేశాలను గౌరవించ వలెను.
b. చాడీలు చెప్పటం అంటే 'అయిష్టపడే విధంగా తోటి ముస్లిం సోదరుడి గురించి మాట్లాడటం' నిషేధించబడినది.
c. ముస్లింలలో పరస్పర ద్వేషం పెరగటానికి చాడీలు చెప్పకోవటం కూడా ఒక కారణం.
d. చెడు అలవాట్లు, గుణాలు ముస్లింలలో నిషేధించబడినాయి.
e. తోటి ముస్లిం సోదరుడిలోని చెడుగుణాలను, అవి వాస్తవంగా అతడిలో ఉన్నవైనా సరే, ఇతరులకు తెలుపటం అనేదే చాడీలు చెప్పటం అనబడుతుంది.
f. తోటి ముస్లిం సోదరుడు సంతోషపడే విధంగా అతడి గురించి మాట్లాడటం ఒక మంచి పద్ధతి.

**గమనిక:** ఈ హదీథ్ చాడీలు చెప్పటం మరియు నిందలు మోపటం ల మధ్య ఉన్న భేదాన్ని, వాటిలోని దుష్టత్వాన్ని స్పష్టంగా విశదీకరిస్తుంది. ఇవి రెండూ నాలుక ద్వారా జరిగే మహా పాపములు. ఇవి అత్యంత హానికరమైనవి. ఇటువంటి ఘోరమైన మహాపాపముల నుండి అల్లాహ్ మనల్ని కాపాడుగాక!

## ప్రశ్నలు

1. నాలుక ద్వారా జరిగే ఘోరమైన మహాపాపముల గురించి వ్రాయండి.
2. చాడీలు చెప్పటం మరియు నిందలు మోపటం ల మధ్య ఉన్న భేదాన్ని వ్రాయండి.
3. సమాజంలో ఐకమత్యాన్ని పెంచే కొన్ని మంచి గుణాల గురించి వ్రాయండి.
4. సమాజానికి నష్టం కలిగించే కొన్ని చెడు గుణాల గురించి వ్రాయండి.
5. ఈ హదీథ్ ఆచరణ మీ జీవితాన్ని, సమాజాన్ని ఎలా మార్చగలదో వివరించండి.

ఈ కోర్సు పాఠ్యపుస్తకంలో మీకు ఎటువంటి తప్పులు కనబడినా, దీనిని ఇంకా మంచిగా తీర్చిదిద్దటానికి ఏమైనా సలహాలు ఇవ్వాలనుకున్నా, వెంటనే సంప్రదించండి - teluguwebmaster@gmail.com. దీని అనువాదంలో, పునర్విమర్శలో పాలుపంచుకున్న సోదరులందరి కృషి అల్లాహ్ స్వీకరించుగాక! ముఖ్యంగా షేఖ్ నజీర్ అహ్మద్ గారు మరియు గోదావరిఖని వాస్తవ్యులైన జుల్ఫీ దావా సెంటరులోని షేక్ నశీరుద్దీన్ గారు చేసిన ఎనలేని సేవలకు అల్లాహ్ తప్పక అనేక రెట్ల పుణ్యాలు ప్రసాదించుగాక! ఆమీన్. మరిన్ని ఇస్లామీయ రచనలకు www. islamhouse.com సందర్శించండి.